క్లుప్తంగా

వధూవరులకు ఆశీర్వాదం



సోమల : వధువుకు శుభాకాంక్షలు చెబుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల: మండలంలోని మోటుమల్లెల పంచాయతీ బాలనాగిరెడ్డిగారిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకుడు పొన్నంరెడ్డి కృష్ణారెడ్డి కుమార్తె దీపికారెడ్డి వివాహ వేడుకల్లో మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. నూతన వధువరులు తేజేశ్వరరెడ్డి, దీపికారెడ్డిని ఆశీర్వదించారు.

శుభాకాంక్షలు

సోమల: మండలంలోని ఆవులపల్లె ఎంపీటీసీ మాజీ సభ్యుడు మల్లప్ప కుమార్తె, నూతన వధువు కుసుమను మంత్రి పెద్దిరెడ్డి మంగళవారం ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలిపారు.

కాటిపేరిలో..

చౌడేపల్లె: కాటిపేరిలో చౌకాదుకాణ డీలర్ రాజప్ప, లలితమ్మల కుమారుడు, వరుడు శ్రావణ్‌కుమార్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. అలాగే అస్వస్థతకు గురైన కాటి పేరి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

కరాటేలో స్వర్ణ పతకాలు



పుంగనూరు: విశాఖపట్నంలో సోమవారం రాత్రి జరిగిన కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన 8 మంది విద్యార్థులకు స్వర్ణ, రజిత పతకాలు లభించినట్లు మస్టార్ సదాశివ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కటా, కుమితే విభాగాల్లో చరణ్, వితలేశ్వర్‌రెడ్డి, సాయి మహేష్‌నాయక్, హర్షవర్ధన్, రాజేష్‌రెడ్డి, హితేష్‌రెడ్డి, లిఖిత్‌సాయి, యశోవర్ధన్ బంగారు, రజిత పతకాలు సాధించారని పేర్కొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

వి.కోట: పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కణ్ణన్ అన్నారు. మంగళవారం పాఠశాలకు పట్టణానికి చెందిన బాబులాల్ రూ.50 వేల విలువ జేసే వాటర్ ప్యూరీఫయ్యర్, పురుషోత్తం నాయుడు రూ.25 వేల విలువ జేసే యూపీఎస్, 2022–23 బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు, ఆంగ్ల ఉపాధ్యాయుడు సుబ్రమణ్యం కలి సి రూ.40 వేల విలువ చేసే సీసీ కెమెరాలను, లయన్స్‌క్లబ్ మండల ప్రెసిడెంట్ సురేంద్రగౌడు రూ.10 వేల విలువజేసే పంపు, మోటారును వితరణగా అందించారు. దాతలకు ఉపాధ్యా య బృందం కృతజ్ఞతలు తెలిపింది.

బాల్య వివాహాలను నిరోధించాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు కుసుమ

సోమల: బాల్య వివాహాల నిరోధానికి ఐసీడీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు అమాస కుసుమ కుమారి అన్నారు. మంగళవారం ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. పొదలగుంటపల్లె ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణం రెడ్డి అంగన్‌వాడీల ద్వారా అందజేస్తున్న పథకాలు, పౌష్టికాహారం వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలన్నారు. వైస్ ఎంపీపీ ప్రభాకర మాట్లాడుతూ లేవుట్ వన్ లో ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ అధికారులు దృష్టిసారించాలని తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రమ్మ మాట్లాడు తూ ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నట్లు దృష్టికి వచ్చిందని, వాటర్ షెడ్ పథకంలో భాగంగా ఏ వర్కులు వచ్చాయో కూడా తెలపడం లేదని సభ దృష్టికి తెచ్చారు. మండల కేంద్రం బస్‌షెల్టర్ వద్ద ఉన్న మద్యం షాపును ఊరి చివరకు మార్చాలని సభ్యులు కోరారు. సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వరరా వు, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, ఎంపీడీఓ నాగరాజ, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

పలమనేరు: పలమనేరు మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ కిరణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యు లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు హాజరు కావాలని కోరారు.

పలమనేరులో భారీ వర్షం

పలమనేరు : పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. పెనుగాలుల కారణంగా పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. నాగమంగళం వద్ద చెన్నై- బెంగళూరు హైవే ఫ్లైఓవర్ వద్ద భారీగా వర్షపు నీరు చేరడంతో రాకపోకలు ఆగాయి. దీనిపై కౌన్సిలర్ రాజేష్ సమాచారం అందించడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. మోటార్ల సాయంతో నీటి తొలగింపు చర్యలు చేపట్టారు. నాగమంగళం గ్రామంలోని వీధులు జలమయంగా మారాయి.

ప్రాజెక్టులను అడ్డుకుంటే సహించం



పుంగనూరు మండలం నేతిగుట్టపల్లె ప్రాజెక్ట్ వద్ద మంగళవారం సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్న వివిధ ప్రాంతాల రైతులు

'పడమటి నియోజకవర్గాలలో నిర్మిస్తున్న ముదివేడు, నేతిగుట్లపల్లె, ఆవులపల్లె ప్రాజెక్టుల నిర్మాణాలకు అడ్డుపడితే సహించేది లేదు. ఉమ్మడి జిల్లాలో ఆరు నియోజకవర్గాలకు సాగునీరు–తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను అడ్డుకుంటే ప్రజా ఉద్యమం తప్పదు.' అని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా, టీటీడీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం నేతిగుట్లపల్లె సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ సాగునీరు–తాగునీరు అందిస్తామన్నారు. – పుంగనూరు

సంక్షేమ ద్రోహి చంద్రబాబు



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడమే చంద్రబాబు లక్ష్యం, అడ్డుకోవడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పడమటి నియోజకవర్గాలకు రూ.2 వేల కోట్లతో ప్రాజెక్టులు నిర్మిస్తుంటే అడ్డుకోవడం దారుణం. ప్రాజెక్టులకు ఎవరు అడ్డువచ్చినా ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం కావడం ఖాయం. వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ పెరుగుతోందని ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారు.

– శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్, చిత్తూరు

చంద్రబాబును ప్రజలు క్షమించరు..



పడమటి నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న మూడు ప్రాజెక్టులతో ఎవరికీ నష్టం లేదు. వీటికి అడ్డు పడితే సహించేది లేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పరుగులు తీస్తోంది. ప్రాజెక్టులతో సుమారు పది మండలాల్లో 20 వేల ఎకరాలకు సాగునీరు –తాగునీరు అందుతుంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు చేయలేని పనులను నాలుగేళ్లలో మంత్రి పెద్దిరెడ్డి చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే చంద్రబాబు ఆరోపణలు చేస్తూ, కేసులు వేయిస్తున్నారు. అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు క్షమిస్తారు. తెలుగుదేశం భూస్థాపితం కావడం తథ్యం

– చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే,పీలేరు

బాబు కుయుక్తులు పారవు



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వంలో కీలకంగా ఉండడం, పడమటి నియోజకవర్గాల్లో ప్రాజెక్టులు నిర్మాణానికి నడుబిగించడంతో మతిచలించి చంద్రబాబునాయుడు తప్పుడు కేసులతో అడ్డుకోవాలని చూస్తున్నారు. చంద్రబాబు కుయుక్తులతో ప్రాజెక్టు నిర్మాణం ఆగవు. అన్ని సాక్ష్యాలతో కోర్టుల్లో విజయం సాధించి ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రజలకు సాగునీరు–తాగునీరు అందించడమే లక్ష్యంగా మంత్రి పెద్దిరెడ్డి పనిచేస్తున్నారు. ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నాం. చంద్రబాబుకు ఇక మనుగడ లేదు, తెలుగుదేశం భవిష్యత్తు అందకారమే.

– నవాజ్‌బాషా, ఎమ్మెల్యే, మదనపల్లె

చంద్రబాబు భస్మాసురుడు



పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. వైఎస్సార్ సీపీకి లభిస్తున్న ఆదరణతో టీడీపీకి మనుగడ లేదని చంద్రబాబు ఇక్కడి ప్రజలపై భస్మాసురహస్తం పెట్టేందుకు వచ్చారు. ప్రజలు ఉద్యమిస్తుండడంతో బాబు టీడీపీ నెత్తిన చేతిని పెట్టి పార్టీని భస్మం చేయడం ఖాయం. 14 సంవత్సరాలు బాబు, మూడున్నర సంవత్సరాలు కిరణ్ సీఎంగా జిల్లాలో ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించారా..?. ప్రాజెక్టులను అడ్డుకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు.

– పోకల అశోక్‌కుమార్, టీటీడీ బోర్డు సభ్యుడు

ఐక్యవేదిక ఆహ్వాన పత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న అశోక్‌కుమార్, ఎమ్మెల్యేలు ద్వారకనాథరెడ్డి, చింతల,

పుంగనూరు: ఉమ్మడి జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, మైనారిటీల ఐక్యవేదిక సమావేశం ఆహ్వాన కరపత్రాలను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్‌బాషా, టీటీడీ బోర్డు మెంబరు పోకల అశోక్‌కుమార్, విడుదల చేశారు. మంగళవారం మండలంలోని నేతిగుట్లపల్లె వద్ద కమిటీ సభ్యులు నాగరాజగౌడు, మధు, మునీంద్రనాయక్, బాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాలను విడుదల చేశారు. ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ జూన్ 12న పట్టణంలోని ఆర్ఆర్ కల్యాణ మండపంలో జరుగనున్న ఐక్య వేదిక సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కమిటీ సభ్యులు గిరిధర్, రాజశేఖర్, దామోదర్, కల్యాణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రేపు పడిగెలకుప్పంలో గడప గడపకు..

వి.కోట: మండలంలోని పడిగెలకుప్పం సచివాలయ పరిధిలోని గ్రామాల్లో గురు, శుక్రవారాలు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొంటారని ఎంపీపీ యువరాజు తెలిపారు. మంగళవారం కొంగాటం గ్రామంలో పంచాయతీ పరిధిలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిపై ఆరా తీస్తారని, సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్ అనితజయరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కమలనాథ్ పాల్గొన్నారు.

సమస్యలను సత్వరం పరిష్కరించాలి

సోమల: సచివాలయాలకు ప్రజల నుంచి వచ్చే సమస్యల వినతులను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మండలంలోని వల్లిగట్ల, కందూరు సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను, హాజరును పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమయపాలన పాటించాలని, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు.

కాపు భవనం ప్రహరీకి భూమి పూజ రేపు

కుప్పం: కాపు, బలిజ సామాజిక వర్గానికి ప్రభుత్వం కేటాయించిన రెండెకరాల స్థలంలో ప్రహారీ నిర్మాణం కోసం గురువారం భూమి పూజ చేస్తున్నట్లు కాపు, బలిజ సంఘం నాయకులు నందకుమార్, చిట్టి, అవినాష్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాంగణ గోడ నిర్మాణం కోసం రూ. 25 లక్షలు మంజూరు చేసిందని వారు పేర్కొన్నారు.

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



రామకుప్పంలో గడప గడపకు మన ప్రభుత్వంలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మంగళవారం రామకుప్పంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఇళ్ల పట్టాల మంజూరు, సీసీ రోడ్ల నిర్మాణాలు, ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ స్కీం వర్తింపు సమస్యలను ప్రజలు విన్నవించారు. స్పందించిన ఆయన అర్హులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడంతోపాటు మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థతో గ్రామీణుల ఇంటి ముంగిటకే అన్నీ వచ్చాయని, గాంధీ కలలు కన్న స్వరాజ్యం వచ్చిందని తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు అప్పి, తజ్‌ముల్ పాషా, వార్డు సభ్యులు జమీను ప్రసాద్,అబ్దుల్, నేతలు కేశవరెడ్డి, నారాయణస్వామి, బాబు, యశ్వంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ఆర్బిట్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఘనత సీఎం జగనన్నదే



సోమల: కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సోమల: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం తెలిపారు. మంగళవారం వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమల బస్టాండు కూడలిలో సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఈశ్వరయ్యతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శీలం బాస్కర్, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి యూత్ అధ్యక్షుడు కుమార్ రాజ, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, పలువురు నేతలుపాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో పులిచెర్ల మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి చేతుల మీదుగా కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం బైక్ ర్యాలీ ర్వహించారు. సర్పంచ్ రాణెమ్మ, షుకూర్, నాయకులు పోకల చంద్ర, ముర్వత్‌భాషా, నాదమునిరెడ్డి, నాగరాజ ప్రసాద్, రెడ్డిబాబులా తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు పూర్తిన సందర్భంగా రొంపిచెర్లలో మంగళవారం సర్పంచ్ ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, నాయకులు డాక్టర్ శ్రీనాథ్, రామనారాయణ రెడ్డి, కోటా వెంకటరమణ, శ్రీనాధనాయుడు, కరీముల్లా, మల్లికార్జునరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా చౌడేపల్లెలో సర్పంచ్ వరుణ్ భరత్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి పంచారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, నేతలు మిద్దింటి కిషోర్‌బాబు, రాధాకృష్ణ, రూపారేఖ, కల్యాణ్‌భరత్, నాగరాజ, అల్తాప్, సద్దాం, మంజునాథ్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



పులిచెర్లలో బైక్ ర్యాలీ



చౌడేపల్లెలో..



రొంపిచెర్లలో..

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. మంగళవారం మండలంలో గుండుగల్లు, హరిజనవాడ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. పథకాల లబ్ధి వివరించి, సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందజేశారు. ఎంపీపీ వెంకటరమణ సొంత పంచాయతీ కావడంతో తమ వాడలోకి ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ప్రజలతో కొద్దిసేపు ఆత్మీయంగా ముఖాముఖి నిర్వహించి, పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి హామీలను అమలు చేయడమే కాకుండా దేశ చరిత్రలో ఎక్కడా లేని పథకాలను సైతం ముఖ్యమంత్రి అమలు చేశారని తెలిపారు. అధికార దాహంతో చంద్రబాబు టీడీపీ నూతన మేనిఫెస్టోలో అలవిగానీ హామీలను తెరపైకి తీసుకొచ్చారని, గతాన్ని మరచిపోని ప్రజలు చంద్రబాబు కుయుక్తులపై మండిపడుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సర్పంచ్ రమణ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, గిరిరాజారెడ్డి, తహసీల్దార్ అమర్నాథ్ పాల్గొన్నారు.

వేడుకగా చౌడేశ్వరీ ఆలయ వార్షికోత్సవం



సదుం: పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న మంత్రి పెద్దిరెడ్డి



పుంగనూరు : రామాలయ పూజల్లో మంత్రి పెద్దిరెడ్డి

సదుం: మండలంలోని జాంద్రపేట శ్రీరామలింగ చౌడేశ్వరీదేవి ఆలయ వార్షికోత్సవం వేడుకగా మంగళవారం ప్రారంభమైంది. అమ్మవారికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీటీసీ ఆనంద, ఆకుల శ్రీనివాసులు, మల్‌రెడ్డి, సురేంద్ర, కృష్ణయ్య, రవి, నరసింహులు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో..

పుంగనూరు: మండలంలోని నడిగడదేశి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండరామస్వామి ఆలయాన్ని మంగళవారం మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించారు. వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వాదం చేశారు. పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డెప్ప, చంద్రారెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

గంగమాంబ తల్లీ..కరుణించు



గంగమాంబ విశ్వరూప దర్శనం



అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు

వి.కోట: పట్టణం శ్రీగంగమాంబ అమ్మవారి జాతర మంగళవారం వైభవంగా జరిగింది. సోమవారం రాత్రి అమ్మవారి శిరస్సును పుర వీధుల్లో ఊరేగించారు. బాణసంచా పేలుళ్లు, డప్పులు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు సాగింది. మంగళవారం ఆలయం వద్ద కొలువుదీరిన అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం వద్ద అగ్నిగుండ ఉత్సవం జరిగింది. వందలాది మంది భక్తి ప్రపత్తులతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. అనంతరం అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఈ సందర్భంగా భక్తుల రాకతో ఆలయం కిటకిటలాడింది. మహిళలు పొంగళ్లు వండి అమ్మవారికి నివేదించారు. భక్తులు దీపాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. పూలగెరిగతో ఊరేగింపు జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉదయం నుంచి ఆలయం వద్ద నిర్వాహకులు అంబలి,శీతలపానీయాలు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

మేనిఫెస్టో అంటే బాబుకు చిత్తు కాగితం



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ

బైరెడ్డిపల్లె : చంద్రబాబుకు మేనిఫెస్టో అంటే చిత్తుకాగితమని, సాధ్యం కాని హామీలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ విమర్శించారు. బైరెడ్డిపల్లెలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకం అమలు చేస్తుంటే దానిపై విమర్శించిన చంద్రబాబు అదే పథకాన్ని కాపీ కొట్టారని, పేరు మార్చి టీడీపీ మేనిఫెస్టోలో పెట్టారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేదలను ధనికులుగా చేస్తామని చంద్రబాబు చెబుతున్నారని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు పేదలు గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రావడం కోసం అడ్డదారులు తొక్కడం, వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను మరిచి పోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. మహానాడును మాయనాడుగా మార్చి, అమలు చేయలేని హామీలను చంద్రబాబు ప్రకటించారని ఆరోపించారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన 600 హామీలను మాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 14 ఏళ్ల అధికారంలో ఉండి చంద్రబాబు చేయలేని అభివృద్ధిని కేవలం నాలుగేళ్లలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారని,మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించారని తెలిపారు.

నాణ్యమైన విత్తనాల పంపిణీ



చౌడేపల్లె : విత్తనాలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు



పులిచెర్లలో విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న బాగా రెడ్డి

చౌడేపల్లె: రైతులకు ఖరీఫ్ సీజన్‌కు నాణ్యమైన వేరుశగన విత్తనాలను ప్రభుత్వం అందజేస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అక్రమాలకు తావులేకుండా రైతుభరోసా కేంద్రాల వద్ద బయోమెట్రిక్ పద్ధతిలో విత్తనాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలానికి 1660 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, బస్తా ధర రూ.1674 అని తెలిపారు. బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ నారా యణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, సర్పంచ్ వరుణ్‌భరత్, నేతలు రాధాకృష్ణ, శివన్న, హరి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల ఆర్బీకెలో మంగళవారం రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ రాణెమ్మ, నాయకులు నాదమునిరెడ్డి, పోకలచంద్ర, నాగరాజ ప్రసాద్, ముర్వత్‌బాషా, రాయల్ మోహన్, ప్రసాద్, సెపుల్లా, గోవర్దన్, లోకేశ్వరరెడ్డి, గురుస్వామి, మునస్వామి, రాజమూర్తి, ఏఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని చలమంగళం ఆర్బీకేలో విత్తన వేరుశనగ పంపిణీని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు షఫీవుల్లా, నాయకులు లతీఫ్, అతావుల్లా, కృష్ణప్ప, ఆమరనారాయణ పాల్గొన్నారు.